ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

7

శ్రీ పాట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా వార్తలు

బుధవారం 1 జనవరి 2025

నెల్లూరు : కిక్కిరిసిన సండే మార్కెట్

ఎన్ని రకాల కేకులో..!

బుచ్చిరెడ్డిపాళెం : జొన్నవాడ ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు

కొత్త ఆశలు.. సరికొత్త ఆకాంక్షలతో...

ఆంగ్ల సంవత్సరాదికి ఘన స్వాగతం

- అర్ధరాత్రి జిల్లావ్యాప్తంగా మిన్నంటిన సంబరాలు
- ఆలయాలు, చర్చిలలో ప్రత్యేక ఏర్పాట్లు

నెల్లూరు (సాంస్కృతికం), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఎన్నో తీపి, గురుతులు మిగిల్చిన 2024 కాలగర్భంలో కలిసిపోయింది. సరికొత్త ఆశలు, ఆకాంక్షలతో 2025వ సంవత్సరం ఆరంభమైంది. మంగళవారం అర్ధరాత్రి పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతు, కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ జిల్లావాసులు ఘనంగా వేడుకలు చేసుకున్నారు. ఇళ్లు, అపార్టుమెంట్లు, ఫంక్షన్‌హాళ్లు తదితర ప్రాంతాల్లో బాణసంచా పేల్చి, కేకుల్ కట్‌చేసి ఆనందం పంచుకున్నారు. ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపేందుకు స్వీట్లు, పండ్లు, కేకులు, పూలమాలలు, బుక్ షాపులు, గిఫ్టు దుకాణాలు, బంగారుషాపులు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి. మిడ్‌నైట్ డిన్నర్లు, పార్టీల కోసం దాదాపు అన్ని హోటళ్లలో గదులు రిజర్వు అయిపోయాయి. కూటమి ప్రభుత్వం 31వ తేదీనే పింఛన్లు, ఉద్యోగులకు జీతాలు ఇవ్వడంతో న్యూయర్ సంబరాల అంగరంగా జరుపుకునేందుకు ప్రతి కుటుంబం సిద్ధమైంది. దీంతో నిత్యావసర సరుకులు దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థలు కళకళలాడుతున్నాయి. కొత్త సంవత్సరం.. కొత్త వాహనం అనే మాటపై వాహన, మొబైల్ దుకాణాల్లోనూ అమ్మకాలు జోరందుకున్నాయి. కాగా, పలువురు ప్రజాప్రతినిధులు జనవరి 1న తాము అందుబాటులో ఉండమని ప్రకటనలు చేశారు. చిరుద్యోగి నుంచి అధికారి వరకు, కార్యకర్త నుంచి నాయకుడి వరుతమ బాస్‌లను ప్రసన్నం చేసుకునేందుకు పూల బొకేలు, మిఠాయిలు, పండ్లు వంటివాటి కోసం భారీగా ఆర్డర్లు ఇచ్చారు. మరోవైపు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసింది.

- ధనుర్మాసం సందర్భంగా తెల్లవారుజాము 4గంటల నుంచే దైవ దర్శనాలు, పూజలు జరుగుతాయి. ఆంగ్ల సంవత్సరం ఆరంభం సందర్భంగా ఆలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ మేరకు ఆలయ నిర్వాహకులు అవసరమైన క్యూలైన్లు, మంచినీరు, వైద్య శిబిరాలు వంటి ఏర్పాట్లు చేశారు. ప్రముఖ ఆలయాల్లో ఉత్సవర్లకు పూలంగి సేవలు జరగనున్నాయి. అలాగే, సాయి మందిరాల్లో తెల్లవారు జాము నుంచి భక్తులు దర్శనం కల్పిస్తున్నారు. ఆలయాలు, బాబా మందిరాలు విద్యుద్దీప అలంకరణలతో శోభిల్లుతున్నాయి.

శుభాకాంక్షలు తెలిపేందుకు పూలబొకేలు రెడీ!

- మంగళవారం సాయంత్రం నుంచే చర్చిలలో క్రైస్తవులు భక్తి, సంగీత కార్యక్రమా లు, బైబిల్ ప్రార్థనలు చేశారు. ఆ తర్వాత అర్ధరాత్రి 12గంటలకు 'హ్యాపీ న్యూయర్' అంటూ శుభాకాంక్షలు తెలుపుకుని కేక్‌లు కట్ చేసి పంచుకున్నారు.
- రాపూరు : పెంచలకోనలో భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేశారు. నెల్లూరు, కడప జిల్లాల నుంచి శ్రీవారి దర్శనార్థం భక్తులు భారీగా తరలివస్తారని, ఈ మేరకు అంతరాలయ దర్శ నం రద్దు చేసినట్లు ఈవో శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ప్రత్యేక క్యూలైన్లు, మంచినీరు, అన్నదానం తదితర ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.
- బుచ్చిరెడ్డిపాళెం : జొన్నవాడ క్షేత్రంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి 9 గంటలకు పెద్ద వెండి నందిపై ఆదిదంపతులు ఊరేగనున్నారు. ముందుగా గంగా, కామాక్షి సమేత మల్లికార్జున స్వామికి కల్యాణం జరగనుంది. ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి శ్రీచక్ర నవావరణ పూజలతోపాటు అంతరాలయం, గర్భాలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ చేయనున్నట్లు ఈవో ఏవీ.శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

SOUTH INDIAN Bank

సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
రీజినల్ ఆఫీస్ : హైదరాబాద్

నమోదిత కార్యాలయం: SIB హౌస్, T.B. రోడ్డు, మిషన్ క్వార్టర్స్, త్రిసూర్, కేరళ - 680001,
ఫోన్: 91-487-2420020, 2442021 (ఫ్యాక్స్)
ప్రాంతీయ కార్యాలయం: నం.157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సికింద్రాబాద్ - 500009, టెలిఫోన్: 040 2784 8404 (Gen) / 2784 8405 (ఫ్యాక్స్), 2784 8406 (DGM)

Ref: RO-HYD/REC/GEN/0487/2024-25 తేది: 30.12.2024

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

1. మెసర్స్ మైథిలీ హాస్పిటల్స్, ప్రాతినిధ్యం వహించు భాగస్వాములు, డి.నం.14/20, ICS రోడ్డు, గూడూరు, తిరుపతి (జిల్లా), ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 524010; **2. మెసర్స్ మైథిలీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్,** ప్రాతినిధ్యం వహించు భాగస్వాములు, డి.నం.14/20, ఐసిఎస్ రోడ్డు, గూడూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 524101; **3. మెసర్స్ మైథిలీ మెడికల్స్,** ప్రాతినిధ్యం వహించు భాగస్వాములు, డి.నం.14/20, ICS రోడ్డు, గూడూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 524101; **4. శ్రీమతి గుర్రం మైథిలీ,** భర్త శ్రీ వెంకటరమణ బాబు, భాగస్వామి: మెసర్స్ మైథిలీ హాస్పిటల్స్, భాగస్వామి: మెసర్స్ మైథిలీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్, భాగస్వామి: మెసర్స్ మైథిలీ మెడికల్స్, డి.నం.14/20, ICS రోడ్డు, ఈస్ట్ గూడూరు, గూడూరు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 524101; **5. శ్రీ లింగంగుంట వెంకటరమణబాబు,** తండ్రి స్వర్గీయ సుందరరామయ్య, భాగస్వామి: మెసర్స్ మైథిలీ హాస్పిటల్స్, భాగస్వామి: మెసర్స్ మైథిలీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్, భాగస్వామి: మెసర్స్ మైథిలీ మెడికల్స్, డి.నం.14/20, ICS రోడ్డు, ఈస్ట్ గూడూరు, గూడూరు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 524101; **6. శ్రీ లింగంగుంట హితాయిష** తండ్రి వెంకటరమణబాబు, భాగస్వామి: మెసర్స్ మైథిలీ హాస్పిటల్స్, భాగస్వామి: మెసర్స్ మైథిలీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్, భాగస్వామి: మెసర్స్ మైథిలీ మెడికల్స్, డి.నం.14/20, ICS రోడ్డు, ఈస్ట్ గూడూరు, గూడూరు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్ - 524101.

సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినట్టి సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు శాఖ (సెక్యూర్డ్ క్రెడిటార్)కు తనఖాపెట్టబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తి పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల) నుండి సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు శాఖ (సెక్యూర్డ్ క్రెడిటార్)కు చెల్లించవలసిన బకాయి **02.11.2024** నాటికి **మెసర్స్ మైథిలీ హాస్పిటల్స్** ఖాతాలో మొత్తం **రూ.5,15,60,170.59** (రూపాయలు ఐదు కోట్ల పదిహేను లక్షల అరవై వేల నూటడెబ్బై మరియు యాభైతొమ్మిది పైసలు మాత్రమే), **మెసర్స్ మైథిలీ మెడికల్స్** ఖాతాలో మొత్తం **రూ.1,23,99,798.50** (రూపాయలు ఒక కోటీ ఇరవైమూడు లక్షల తొంభైతొమ్మిది వేల ఏడువందల తొంభైనిమిది మరియు యాభై పైసలు మాత్రమే) & **మెసర్స్ మైథిలీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్** ఖాతాలో మొత్తం **రూ.1,06,83,584.29** (రూపాయలు ఒక కోటీ ఆరు లక్షల ఎనభైమూడు వేల ఐదువందల ఎనభైనాలుగు మరియు ఇరవైతొమ్మిది పైసలు మాత్రమే) తో పాటు వాటిపై భవిష్య వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరా రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది"** మరియు **"ఏది అక్కడ ఉంటే అదే"** నిబంధనపై **27.01.2025**న విక్రయించబడునని ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడ్డానది.

ఆస్తి యజమాని పేరు : శ్రీమతి గుర్రం మైథిలీ

స్థిరాస్తి వివరణ :

ఐటం నం.1 : భూమి విస్తీర్ణం ఎ.2.37 సెంట్లు. (ఎ.1.11 సెంట్లు+ఎ.0.64 సెంట్లు + ఎ.0.62 సెంట్లు) దిగువ విధంగా ఉన్నవి.
1 (i) ఎస్ఆర్ఓ గూడూరు, విక్రయ దస్తావేజు నం.249/2017, తేది:09.02.2017లో ఖాతా నం.444, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.920-1లో ఎ.1.11 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: వేలూరు శ్రీహరి రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం: ఎక్సిక్యూటెంటు చెందిన భూమి. ఉత్తరం: ఎక్సిక్యూటెంటుకు చెందిన భూమి, దక్షిణం: ఇరిగేషన్ చానల్.
1 (ii) ఎస్ఆర్ఓ గూడూరు, విక్రయ దస్తావేజు నం.249/2017, తేది:09.02.2017లో ఖాతా నం.444, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.935-ఎలో ఎ.0.64 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు:మాగుంట జగన్మోహన్ రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం: మాగుంట జగన్మోహన్ రెడ్డికి చెందిన భూమి. ఉత్తరం: మాగుంట జగన్మోహన్ రెడ్డికి చెందిన భూమి. దక్షిణం: ఇరిగేషన్ చానల్.
1 (iii) ఎస్ఆర్ఓ గూడూరు, విక్రయ దస్తావేజు నం.249/2017, తేది:09.02.2017లో ఖాతా నం.444, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.935-ఇలో ఎ.0.62 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: మాగుంట జగన్మోహన్ రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం: మాగుంట జగన్మోహన్ రెడ్డికి చెందిన భూమి, ఉత్తరం: ఇరిగేషన్ చానల్, దక్షిణం: మాగుంట జగన్మోహన్ రెడ్డికి చెందిన భూమి.
ఐటం నం.2 : ఎస్ఆర్ఓ గూడూరు, విక్రయ దస్తావేజు నం.1030/2017, తేది:10.05.2017లో ఖాతా నం.444, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.918లో ఎ.1.75 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: గుర్రం మైథిలీకి చెందిన భూమి, పశ్చిమం: పెన్న చైతన్య రెడ్డికి చెందిన భూమి, కొంత విస్తీర్ణం, గుర్రం మైథిలీకి చెందిన భూమి, ఉత్తరం: గుర్రం మైథిలీకి చెందిన భూమి, దక్షిణం: ఇరిగేషన్ చానల్.
ఐటం నం.3 : ఎస్ఆర్ఓ గూడూరు, విక్రయ దస్తావేజు నం.1031/2017, తేది:10.05.2017లో ఖాతా నం.444, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.929-ఎ, 929-బి లో ఎ.0.41 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: గుర్రం మైథిలీకి చెందిన భూమి, పశ్చిమం: గుర్రం మైథిలీకి చెందిన భూమి, ఉత్తరం: గుర్రం మైథిలీకి చెందిన భూమి, దక్షిణం: గుర్రం మైథిలీకి చెందిన భూమి.
ఐటం నం.4 : ఎస్ఆర్ఓ గూడూరు, విక్రయ దస్తావేజు నం.1032/2017, తేది:10.05.2017లో ఖాతా నం.2033, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.929-బి, 932-ఎ, 932-బి, 933 మరియు 934-2లో ఎ.4.33 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: ఏలూరు శ్రీహరి రెడ్డికి చెందిన భూమి కొంత విస్తీర్ణం మరియు కామిరెడ్డి శ్రీనివాస రెడ్డికి చెందిన భూమి కొంత విస్తీర్ణం. పశ్చిమం: గుర్రం మైథిలీకి చెందిన భూమి, ఉత్తరం: న్యాస సుధాకర్ రెడ్డికి చెందిన భూమి, కొంత విస్తీర్ణం మరియు దేవుని మాన్యంకు చెందిన భూమి కొంత విస్తీర్ణం. దక్షిణం: గుర్రం మైథిలీకి చెందిన భూమి.
ఐటం నం.5 : ఎస్ఆర్ఓ గూడూరు, విక్రయ దస్తావేజు నం.1033/2017, తేది:10.05.2017లో ఖాతా నం.2033, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.917-2బి-బి, 934-1ఎ, 934-1బి, 934-1సి, 935-సి మరియు 935-ఎఫ్ లో ఎ.2.01 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: గుర్రం మైథిలీకి చెందిన భూమి. పశ్చిమం: గుర్రం మైథిలీకి చెందిన భూమి. ఉత్తరం: సర్వేనం.937లో ఇరిగేషన్ చానల్ కొంత విస్తీర్ణం మరియు మాగుంట మధుసూదన్ రెడ్డికి చెందిన భూమి కొంత విస్తీర్ణం. దక్షిణం: ఇరిగేషన్ చానల్ కొంత విస్తీర్ణం మరియు గుర్రం మైథిలీ రెడ్డికి చెందిన సర్వే నం.913లో భూమి కొంత విస్తీర్ణం.
ఐటం నం.6 : భూమి విస్తీర్ణం ఎ.4.93 సెంట్లు. (ఎ.4.30 సెంట్లు+ఎ.0.63 సెంట్లు) దిగువ విధంగా ఉన్నవి.
6 (i) ఎస్ఆర్ఓ గూడూరు, విక్రయ దస్తావేజు నం.1034/2017, తేది:10.05.2017లో ఖాతా నం.2033, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.915-3, 916 మరియు 936-2బి లో ఎ.4.30 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: గుర్రం మైథిలీకి చెందిన భూమి, పశ్చిమం: ఎన్‌హెచ్-5 రోడ్, ఉత్తరం: చెరువు, దక్షిణం: పెన్న చైతన్య రెడ్డికి చెందిన భూమి.
6 (ii) ఎస్ఆర్ఓ గూడూరు, విక్రయ దస్తావేజు నం.1034/2017, తేది:10.05.2017లో ఖాతా నం.2033, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.917-1లో ఎ.0.63 సెంట్ల విస్తీర్ణ భూమి. **సరిహద్దులు:** తూర్పు: పెన్న చైతన్య రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం: గుర్రం మైథిలీకిచెందిన భూమి, ఉత్తరం: ఇరిగేషన్‌చానల్, దక్షిణం: పెన్నా చైతన్య రెడ్డికి చెందిన భూమి.
ఐటం నం.7 : ఎస్ఆర్ఓ గూడూరు, విక్రయ దస్తావేజు నం.1035/2017, తేది:10.05.2017లో ఖాతా నం.2033, రెవెన్యూ రికార్డ్స్ 1బి క్రింద సర్వే నం.919-1ఎ, 919-1బి1, 919-2, 928-1బి, 929-డి మరియు 929-ఇ లో ఎ.3.00 సెంట్ల విస్తీర్ణ భూమి. సరిహద్దులు: తూర్పు: గుర్రం మైథిలీకి చెందిన భూమి, పశ్చిమం: గుర్రం మైథిలీకి చెందిన భూమి, ఉత్తరం: గుర్రం మైథిలీకి చెందిన భూమి, దక్షిణం: ఇరిగేషన్ చానల్ కొంత విస్తీర్ణం మరియు సర్వే నం.913 లో భూమి కొంత విస్తీర్ణం.

రిజర్వు ధర	రూ.7,70,00,000/- (రూపాయలు ఏడు కోట్ల డెబ్బై లక్షలు మాత్రమే)
బయానా (EMD)	రూ.77,00,000/- (రూపాయలు డెబ్బైఏడు లక్షలు మాత్రమే) బయానాను 26.01.2025న లేదా ఆలోగా సా.04.00 గం. వరకు డిపాజిట్ చేయవలెను
బిడ్ పెరుగుదల మొత్తం	రూ.1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే)
వేలం తేది మరియు సమయం	27.01.2025 ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. వరకు (అమ్మకం ముగిసే వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)
బ్యాంకుకు తెలిసిన తాఖట్టు రుణభారాలు	లేవు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్ పోర్టల్ (సెక్యూర్డ్ క్రెడిటర్) వెబ్‌సైట్ అనగా www.southindianbank.comలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. వివరాలు https://bankauctions.inలో కూడా అభిస్తాయి. ఆస్తి తనిఖీ, ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు లేదా బిడ్ల దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణ కోసం సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్‌ను 09000297130/09290616886లో సంప్రదించండి.

తేది: 30.12.2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
(చీఫ్ మేనేజర్)

జిల్లా ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా బాలాంజనేయులు

నెల్లూరు(హరనాథపురం), (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా బాలాంజనేయులు నియమితులయ్యారు. ఇప్పటి వరకు జిల్లా రిజిస్ట్రార్‌గా పనిచేసిన హరివర్మ మంగళవారం ఉద్యోగ విరమణ పొంద డంతో ఆయన స్థానంలో ఒంగోలు రిజిస్ట్రార్ బాలాంజనేయులును ఇన్ చార్జిగా ప్రభుత్వం నియమించింది. బాలాంజనేయులు గతంలో నెల్లూరు జిల్లా రిజిస్ట్రార్‌గా పనిచేస్తూ ఒంగోలుకు బదిలీ అయిన విషయం విదితమే.

పోలీసు పరీక్షలకు 275 మంది హాజరు

నెల్లూరు(క్రైం), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని పోలీసు కవాతు మైదానంలో జరుగుతున్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. 600 మంది అభ్యర్థులకుగాను 275 మంది మాత్రమే హాజరయ్యారు. 325 మంది గైర్హాజరయ్యారు. అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించి, ఎత్తు, ఛాతీ కొలతలు తీసిన అనంతరం 1600, 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్ పరీక్షలు నిర్వహించారు. ఎస్పీ కృష్ణకాంత్ పర్యవేక్షించారు.

నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(హరనాథపురం), డిసెంబరు(ఆంధ్రజ్యోతి) : సీడాప్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇప్పిస్తున్నామని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి మానిపాటి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మూ డు నెలల ఈ శిక్షణకు ఆసక్తి గల వారు ఈ నెల 6వ తేదీలోపు విద్యార్హతల సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం ఫోన్ 7780 676306 నెంబరును సంప్రదించాలని కోరారు.

వేణుగోపాలుడికి స్వర్ణ వైరముడి సేవ

నెల్లూరు (సాంస్కృతికం), డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని మూలాపేట వేణుగోపాల స్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు మంగళవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ధనుర్మాసోత్సవాల్లో గోదాదేవికి విశేష పూజలు, తిరుప్పావై సేవాకాలం జరిగాయి. సాయంత్రం వేణుగోపాల స్వామికి స్వర్ణ వైరముడి సేవ అలంకారంలో ప్రాకారోత్సవం జరిగింది. గోదాదేవికి సహస్ర దీపాలంకరణ సేవ, ఊంజల్ సేవ జరిగాయి. ఆలయ చైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, సహాయ కమిషనర్, ఈవో జే శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

ఎస్సీ కులగణన జాబితాపై అభ్యంతరాలు తెలపండి : డీడీ

నెల్లూరు(హరనాథపురం), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : సచివాలయ సిబ్బంది ద్వారా ప్రభుత్వం గతేడాది నిర్వహించిన ఎస్సీ కులగణన జాబితాను సచివాలయ నోటీసు బోర్డులలో ఉంచామని సోషల్ వెల్ఫేర్ డీడీ కే శోభారాణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబితాపై అభ్యంతరాలు ఉంటే జనవరి 7వ తేదీలోగా తెలియచేయాలని కోరారు. వాస్తవానికి అభ్యంతాల స్వీకరణ గడువు మంగళవారంతో ముగిసిందని, దానిని ప్రభుత్వం జనవరి 7వ తేదీ వరకు పొడిగించిందని తెలిపారు.